

Dr.G.Rajesh

CMD INB MEDIA GROUP

TRUTH | TRUST | IMPACT

# INB TIMES

VOICE OF THE PEOPLE

INB TELUGU NEWS

ప్రచురణ: , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సంపుటి : 03 సంచిక : 85 ఎడిటర్ : జి.రాజేష్ ఆదివారం 21 జూన్ 2026 పేజీలు : 6 వెల రూ. 4.00


# ప్రకృతి సేద్యంతోనే రైతులకు- భూమికి ప్రయోజనం

- మితిమీరిన ఎరువులు, పురుగుమందులతో భూమి విషతుల్యం
- క్రిమి సంహారక అవశేషాలున్న ఉత్పత్తులకు ప్రపంచదేశాల తిరస్కరణ
- అన్నదాతల కష్టం తెలుసుకునేందుకు ప్రతీ రైతు ఇంటికీ ప్రజాప్రతినిధులు
- వేస్ట్ టూ ఎనర్జీ ప్లాంట్లలో వ్యర్థాల నుంచి విద్యుత్ తయారీ
- పీఎం కిసాన్- అన్నదాత సుఖీభవ కింద రైతులకు రూ.3,125 కోట్లు విడుదల






- ఏటా రూ.20 వేలు ఇస్తామన్న హామీ నిలబెట్టుకున్నాం
- రైతులు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుంది
- 48 గంటల్లో ధాన్యం కొనుగోలు మొత్తాన్ని జమచేస్తున్నాం
- రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మళ్లాలి
- ఆంధ్రాను మించి తెలంగాణ ధాన్యం పండిస్తోంది
- వైకాపా హయాంలో రైతులు నానా కష్టాలు పడ్డారు
- లింగగుట్లో అన్నదాత సుఖీభవ నిధులు విడుదల
- రైతులకు అండగా ఉంటామని ప్రకటించిన చంద్రబాబు

చిలకలూరిపేటఐఎన్‌బిటైమ్స్

: ప్రకృతి సేద్యంతోనే రైతులకు- భూమికి ప్రయోజనం ఉంటుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. మితిమీరిన ఎరువులు, పురుగుమందుల వాడకంతో రైతులు పండించిన పంటతో పాటు, ప్రజారోగ్యానికి, భూసారానికి నష్టం కలుగుతోందని ఆయన అన్నారు. క్రిమిసంహారక మందుల వినియోగం కారణంగా ఇటీవల 3 మిర్చి కంటైనర్లను చైనా దేశం తిప్పి పంపిందని ఆయన అన్నారు. పల్నాడు జిల్లా చిలకలూరిపేట నియోజకవర్గం లింగంగుంట్ల గ్రామంలో నిర్వహించిన పీఎం కిసాన్-అన్నదాత సుఖీభవ, స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమాల్లో ముఖ్యమంత్రి పాల్గొన్నారు. పీఎం కిసాన్ -అన్నదాత సుఖీభవ పథకంలో భాగంగా ప్రధాని మోదీ పాల్గొన్న కార్యక్రమాన్ని రైతులతో కలిసి సీఎం వర్చువల్ గా వీక్షించారు. అన్నదాత సుఖీభవ పథకం తొలివిడత నిధుల విడుదలలో భాగంగా రాష్ట్రంలోని 46.86 లక్షల మంది రైతులకు రూ.3,125 కోట్ల చెక్కును రైతులకు అందించారు. రూ.7 వేల చొప్పున రైతుల ఖాతాల్లో తొలివిడత నిధులు జమ చేశామని స్పష్టం చేశారు. గత పాలకులు రూ.12,500 ఇస్తామని కేవలం రూ.7500 మాత్రమే చేతిలో పెట్టారని అన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా కూటమి ప్రజా ప్రభుత్వం రైతులకు ఏడాదికి రూ.20 వేలు ఆర్థిక సాయం చేస్తున్నట్టు తెలిపారు. విత్తన సరఫరా నుంచి మార్కెటింగ్ వరకూ రైతులు ఇబ్బందులు పడకుండా ప్రజా ప్రభుత్వం రైతులకు అండగా ఉందని అన్నారు. ధాన్యం కొనుగోలు చేసి గత పాలకులు రైతులకు బకాయిలు పెట్టి పోయారని, కూటమి అధికారంలోకి వచ్చాకే 48 గంటల్లో రైతులకు ధాన్యం చెల్లింపులు చేస్తున్నామన్నారు.

మిగతా 2లో

## విలువలను కాపాడాలి...
# భావితరాలకు అందించాలి

- యోగా సాధనతో మానసిక, శారీరక ఆరోగ్యం
- సంజీవని కార్యక్రమంలో యోగాకు చోటు
- దేశానికి ఆధ్యాత్మిక హబ్‌గా ఆంధ్రప్రదేశ్
- యోగాకు గుర్తింపు తెచ్చిన ఆధ్యాత్మిక వేత్త బాబా రాందేవ్
- ఉండవల్ల గుహల వద్ద అంతర్జాతీయ యోగా నిర్వహణ
- బాబాతో కలసి ఆసనాలు వేసిన చంద్రబాబు
- చంద్రబాబు విజినరీ నేత అన్న బాబా రాందేవ్



2లో

# ఖాళీ ఖజానా అప్పగించిన జగన్

- చంద్రబాబు దక్షతతో గాడిలో పడుతున్న రాష్ట్రం
- రైతులు సేంద్రియ పంటలవైపు మొగ్గాలి: అచ్చన్నాయుడు



2లో

## ఒడిషాలో 47వేల కోట్లతో
# అభివృద్ధి పనులు

- రెండేళ్ల పాలన పూర్తయిన సందర్భంగా మోడీ ప్రకటన
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో కలసి ప్రారంభించిన ప్రధాని
- ముర్ము స్వగ్రామం పహాడ్‌పూర్‌ను సందర్శించిన మోడీ
- అభివృద్ధి చేసి సోలార్ విలేజ్‌గా మారుస్తామని ప్రకటన

మిగతా 2లో



భువనేశ్వర్,ఐఎన్‌బిటైమ్స్

ఒడిషా రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఒడిశాలోని మయూర్‌భంజ్‌లో జరిగిన 'వికాస్ రా ధారా, ఒడిశా సారా' బహిరంగ సభలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒడిశా సర్వతోముఖాభివృద్ధి కోసం దాదాపు రూ.47,000 కోట్ల విలువైన పలు

## నేతన్నలు, హస్త కళాకారులు
# గౌరవప్రద జీవనమే లక్ష్యం

- ఉచిత విద్యుత్ తో చేనేత కుటుంబాల్లో వెలుగులు
- క్లస్టర్లు, మెగా క్లస్టర్ల ఏర్పాటుతో నిత్య ఉపాధి
- ఆప్కో, లేపాక్షిషోరూమ్ ల ప్రక్షాళన
- అమరావతిలో 10 ఎకరాల్లో నిఫ్ట్ ఏర్పాటు
- రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత

మిగతా 2లో



అమరావతి, ఐఎన్‌బిటైమ్స్ రాష్ట్ర వ్యాప్తంగా నేతన్నలు, హస్త కళాకారులు గౌరవప్రదమైన జీవనం సాగించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, త్వరలో నేతన్న భరోసా పథకానికి శ్రీకారం చట్టనున్నామని రాష్ట్ర చేనేత, జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు. విదేశాల్లో కూడా లేపాక్షి షోరూమ్ లు ఏర్పాటు చేయనున్నామన్నారు. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల మండలి ద్వారా యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. అమరావతిలోని రాష్ట్ర

# బాల్య వివాహాలు లేని తెలంగాణ కోసం కృషి

- బాలలహక్కుల పరిరక్షణ కమిటీ కృషి చేయాలి
- సమీక్షా సమావేశంలో మంత్రి సీతక్క సూచన

హైదరాబాద్ ఐఎన్‌బిటైమ్స్

తెలంగాణను బాల్య వివాహ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలని మంత్రి సీతక్క సూచించారు. అలాగే పిల్లల రక్షణ చర్యలను మరింత బలోపేతం చేయడం, పిల్లలపై జరుగుతున్న దుర్వినియోగం మరియు పోక్సో కేసులను తగ్గించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన



## వీబీజీ రామ్‌జీ చట్టాన్ని సవరించాల్సిందే

- ప్రస్తుత విధానంతో పంచాయితీల బలహీనం
- కేంద్రానికి లేఖ ర ఆశామన్న మంత్రి సీతక్క

2లో




## హైడ్రా ద్వారా 600 ఆపరేషన్స్ పూర్తి

- లక్షా పదివేల కోట్ల ఆస్తులు కాపాడాం
- హైడ్రాపై దుష్ప్రచారం తగదు
- మీడియా సమావేశంలో కమిషనర్ రంగనాథ్



2లో

# ‘అన్నదాత సుఖీభవ’ నిధుల విడుదల

- రైతులకు కొండంత అండగా కూటమి ప్రభుత్వం.
- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

రాష్ట్ర ప్రభుత్వం రైతుల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అమలు చేస్తున్న అన్నదాత సుఖీభవ పథకం నిధుల విడుదల కార్యక్రమం శనివారం విజయవాడ రూరల్ మండలం గొల్లపూడి వ్యవసాయ మార్కెట్ యార్డులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి గద్దె అనురాధ , మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు , పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు ప్రత్యక్ష ప్రసారాన్ని అందరూ వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ రైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా రైతు కుటుంబాలకు నేరుగా ఆర్థిక సహాయం అందించి వ్యవసాయ ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యమన్నారు.

మైలవరం నియోజకవర్గంలోని ఐదు మండలాల రైతులకు ఈ విడతలో నిధులు విడుదలయ్యాయని తెలిపారు. ఇబ్రహీంపట్నం మండలంలో 3,237 మంది రైతులకు రూ.1.62 కోట్లు, జి.కొండూరు మండలంలో 7,558 మంది రైతులకు రూ.3.78 కోట్లు, మైలవరం మండలంలో 7,389 మంది రైతులకు రూ.3.69 కోట్లు, రెడ్డిగూడెం మండలంలో 8,395 మంది రైతులకు రూ.4.20 కోట్లు, విజయవాడ రూరల్ మండలంలో 3,662 మంది రైతులకు రూ.1.83 కోట్లు ‘అన్నదాత సుఖీభవ’ పథకం కింద జమయ్యాయని వివరించారు. అదేవిధంగా పీఎం కిసాన్ పథకం కింద ఇబ్రహీంపట్నం మండలంలో 2,116 మంది రైతులకు రూ.0.42 కోట్లు, జి.కొండూరు మండలంలోని 6,206 మందికి రూ.1.24 కోట్లు, మైలవరం మండలంలోని 6,371 మందికి రూ.1.27 కోట్లు, రెడ్డిగూడెం మండలంలో 5,992 మందికి రూ.1.20 కోట్లు, విజయవాడ రూరల్ మండలంలోని 2,573 మందికి రూ.0.51 కోట్లు జమయ్యాయని తెలిపారు. మొత్తంగా మైలవరం నియోజకవర్గ వ్యాప్తంగా 30,241 మంది రైతులకు అన్నదాత సుఖీభవ కింద రూ.15.12 కోట్లు, 23,258 మంది రైతులకు పీఎం కిసాన్ కింద రూ.4.64 కోట్లు, కలిపి 53,499 మంది రైతులకు రూ.19.78 కోట్ల ఆర్థిక సహాయం అందిందని ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు వెల్లడించారు. భారత ప్రధాని మోడీ కి, సీఎం చంద్రబాబు కి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి, మంత్రి లోకేష్ గారికి రైతుల తరపున కృతజ్ఞతలు తెలిపారు. రైతుల అభ్యున్నతికి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేందుకు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తెలిపారు. ఈ కార్యక్రమంలో





వ్యవసాయ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతు సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, కూటమి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయ సమావేశం అయినా మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్ పల్లి ప్రతినిధి, జూన్ 20
మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నంబర్ 2140/2006)ఆధ్వర్యంలో 2026 జూన్ 20వ తేదీ శనివారం నిర్వహించిన సాధారణ సభ్యుల సమావేశం (జనరల్ బాడీ మీటింగ్) విజయవంతంగా జరిగింది. ఈ సమావేశానికి కాలనీవాసులు పెద్ద సంఖ్యలో హాజరై తమ మద్దతు, సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన కాలనీ సభ్యులందరికీ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అభివృద్ధి, సంక్షేమానికి సంబంధించిన పలు అంశాలపై సభ్యులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. సమావేశంలో పాల్గొన్న సభ్యులందరూ ఏకగ్రీవంగా మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ ఎన్నికలను నిర్వహించేందుకు ఆమోదం తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రజాస్వామ్య పద్ధతిలో నిర్వహించాలని సభ్యులు సూచించారు. ఎన్నికల తేదీ, ఎన్నికల ప్రక్రియ, నామినేషన్లు మరియు ఇతర పూర్తి వివరాలను తదుపరి 24 గంటలలో ప్రకటిస్తామని మిత్రా హిల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం వెల్లడించింది. కాలనీ అభివృద్ధి కోసం సభ్యులందరూ ఇదే విధంగా సహకరించాలని కార్యవర్గం కోరింది.

## ఉత్తమ కాలుష్య నియంత్రణ సర్టిఫికెట్ అందుకున్న రాందేవ్ హాస్పిటల్




ఐ ఎన్ డి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 20
కూకట్‌పల్లిలోని రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ ప్రతిష్ఠాత్మకమైన హెల్త్‌కేర్ లీడర్‌షిప్ కాన్ఫరెన్స్ సందర్భంగా యశోద హాస్పిటల్స్ హైటెక్ సిటీలో నిర్వహించిన కార్యక్రమంలో ఉత్తమ కాలుష్య నియంత్రణ (దీవర్‌్రాశీశ్రీశ్రీబ్‌ఱశీఅ జశీ‌త్‌తీశీశ్రీ) అవార్డును అందుకోవడం మాకు ఎంతో ఆనందంగా గర్వకారణంగా ఉంది. ఈ అవార్డును మా సీఈఓ డా. ఎన్. యోబు స్వీకరించారు. కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణ, బయోమెడికల్ వ్యర్థాల సమర్థ నిర్వహణ, హరిత ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాల అమలులో ఆసుపత్రి చేసిన విశిష్ట కృషికి గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సదస్సుకు తెలంగాణ గవర్నర్ మహామహులు శివ్ ప్రతాప్ శుక్లా ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమానికి మరింత గౌరవాన్ని చేకూర్చారు. దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ వైద్య నిపుణులు, ఆరోగ్య రంగ నాయకులు, విధాన నిర్ణేతలు, ఆసుపత్రి నిర్వాహకులు, నాణ్యత నిపుణులు ఈ కార్యక్రమంలో పాల్గొని ఆరోగ్య రంగంలో నాయకత్వం, ఆవిష్కరణలు, స్థిరమైన అభివృద్ధి, ఉత్తమ సేవలపై చర్చించారు. ఈ ప్రతిష్ఠాత్మక అవార్డు రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, సహాయక సిబ్బంది అందరి సమిష్టి కృషికి నిదర్శనం. నాణ్యమైన వైద్య సేవలను అందిస్తూ పర్యావరణ పరిరక్షణలో ముందంజలో నిలవాలనే మా సంకల్పానికి ఇది గుర్తింపుగా నిలిచింది. ఈ విజయానికి సహకరించిన ప్రతి ఒక్కరికీ మా హృదయపూర్వక కృతజ్ఞతలు. ఈ గుర్తింపు భవిష్యత్తులో మరింత ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడానికి మాకు ప్రేరణగా నిలుస్తుంది. ఈ విశిష్ట విజయాన్ని సాధించిన రామ్‌దేవ్‌రావు హాస్పిటల్ కుటుంబ సభ్యులందరికీ హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ లోక్ అదాలత్ ద్వారా భారీ సంఖ్యలో కేసుల పరిష్కారం



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ జూన్ 20 మండల్ లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో శనివారం రోజు కూకట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో జాతీయ లోక్ అదాలత్ (నేషనల్ లోక్ అదాలత్ ) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని 3వ అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం. వెంకటేశ్వరరావు , 4వ అదనపు జిల్లా న్యాయమూర్తి రామ్ ప్రసాద్ , ఇతర న్యాయమూర్తులు, డీసీపీ రితి రాజ్ , వారి బృందం, కూకట్‌పల్లి కోర్టు జనరల్ సెక్రటరీ సురేందర్ గౌడ్ మరియు కార్యవర్గ సభ్యులు సంయుక్తంగా ప్రారంభించారు.
ఈ జాతీయ లోక్ అదాలత్‌లో వివిధ రకాల కేసులకు సంబంధించిన లిటిగెంట్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరస్పర అవగాహనతో అనేక కేసులు విజయవంతంగా పరిష్కారం కావడం జరిగింది. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసు అధికారులు,లిటిగెంట్లు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని నేషనల్ లోక్ అదాలత్ విజయవంతం చేశారు.

## నూతన ఫైర్ ఇంజన్ ప్రారంభం

**ప్రజల భద్రతకు మరింత బలోపేతం- ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య**








ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ, జూన్ 20: నందిగామ పట్టణంలోని ముక్కపాటి కాలనీలో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ కార్యాలయంలో నూతన ఫైర్ ఇంజన్‌ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య శనివారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక కేంద్ర అధికారులు, మున్సిపల్ కమిషనర్, కూటమి నాయకులు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య మాట్లాడుతూ ప్రజల ప్రాణ, ఆస్తి రక్షణలో అగ్నిమాపక శాఖ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. నూతన ఫైర్ ఇంజన్ అందుబాటులోకి రావడం వల్ల అత్యవసర పరిస్థితుల్లో మరింత వేగంగా సేవలు అందించే అవకాశం కలుగుతుందని పేర్కొన్నారు. అనంతరం కార్యాలయ ఆవరణలో ఇంకుడు గుంతను ప్రారంభించి మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, కార్యకర్తలు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## భరత్ నగర్ కాలనీలో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం, హాజరైన బండి రమేష్



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 20అంగ రంగ వైభవంగా భరత్ నగర్ కాలనీ లో శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలలో బాగంగా స్వామి వారి కళ్యాణ మండపంలో ఘనంగా నిర్వహించిన కల్యాణ మహోత్యము ఇట్టి కార్యక్రమం లో ముక్య అతిథిగా కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ కాలని సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ పి నాగిరెడ్డి, ఆలయ ఈఓ సతీష్ బాబు, ఆలయ కమిటీ చైర్మన్ సూర్య నారాయణ మూర్తి, కమిటీ సభ్యులు బిక్షపతి గౌడ్, సత్య నారాయణ,నాగేందర్, మణెమ్మ, సంక్షేమ సంఘం సభ్యులు నాగేశ్వర్ రావు, నరేష్ కుమార్, మధు, అనిల్ నాగరాజు, ఖ.వెంకట్ రావు ,భరత్ నగర్ కాలనీ వెజిటబుల్ మార్కెట్ చైర్మన్ కె పుష్ప రెడ్డి, వైస్ చైర్మన్ ప్రకాష్ ముదిరాజు,బి బ్లాక్ అద్యక్షులు తూము వేణు, సీనియర్ నాయకులు సాదు ప్రతాప్ రెడ్డి, దేశాల్, సంజీవ రావు, అంజయ్య, రమేష్ ముదిరాజు,చీ.రామ కృష్ణ వీకే రావు, అంబటి శ్రీనివాస్, గొల్ల కృష్ణ,చక్రి యాదవ్,జగదీష్, కృష్ణ య్యా, గోపాల్ రెడ్డి, పాండు రంగా రావు, నరేందర్ గౌడ్, కాలని వాసులు భక్తులు, దాతలు, మహిళా సోదరీమణులు పాల్గొన్నారు

## అనాసాగరం--హనుమంతపాలెం రహదారి పునర్నిర్మాణం పూర్తి.





ఐ ఎన్ బి టైమ్స్ నందిగామ జూన్ 20:హనుమంతపాలెం గ్రామ పరిధిలో, జాతీయ రహదారి-9 (చీఎ-9) వద్ద ఉన్న అనాసాగరం నుండి హనుమంతపాలెం వరకు 2.385 కిలోమీటర్ల మేర చేపట్టిన రహదారి పునర్నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయ్యాయి. రూ.148 లక్షల అంచనా వ్యయంతో నాబార్డ్ (చీూదీూ=ణ) గ్రాంటు ద్వారా ఈ అభివృద్ధి కార్యక్రమం అమలులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు అధికారులతో కలిసి పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య గారు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి మెరుగైన రహదారి సౌకర్యాలు అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనాసాగరం,హనుమంతపాలెం రహదారి పునర్నిర్మాణంతో స్థానిక ప్రజలకు సురక్షితమైన, సౌకర్యవంతమైన రవాణా అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. వ్యవసాయ ఉత్పత్తుల రవాణా, విద్యార్థులు, ఉద్యోగులు మరియు సాధారణ ప్రజల ప్రయాణాలకు ఈ రహదారి ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీ చైర్మన్ రాటకొండ చంద్రశేఖర్, అధికారులు, కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు మరియు పలువురు ప్రజలు పాల్గొన్నారు.

## ప్రైవేటు పాఠశాలల్లో ఫీజు నియంత్రణ చేపట్టాలని కూకట్ పల్లి, బాలానగర్ మండలాల విద్యాశాఖాధికారులకి వినతి పత్రం సమర్పించిన బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు...



ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, జూన్ 20 ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షుడు తూము నిఖిల్ కుమార్ బిఆర్ఎస్ వి రాష్ట్ర నాయకులు అశ్వంత్ కుమార్ కూకట్ పల్లి, బాలానగర్ మండలాల విద్యాశాఖాధికారులకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు పెంచుతూ సామాన్య, మధ్యతరగతి ప్రజలను దోచుకుంటున్నాయని, విద్యను వ్యాపార సంస్థలుగా మార్చారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు లేనందువలన పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రైవేటు పాఠశాలల్లో చేరుస్తున్నారని , మౌలిక సదుపాయాలు కల్పిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో కూడా హాజరు శాతం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం నాయకులు, జిల్లా అక్షయ్, సూర్య ,పల్లపు గిరీష్, దుర్గా ప్రసాద్, సిద్దార్థ తదితరులు పాల్గొన్నారు.

# మాఇంటి బంగారం ఓపెనింగ్ కలెక్షన్స్ అదుర్స్




సమంత ప్రధాన పాత్రలో నటించిన లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'మా ఇంటి బంగారం' థియేటర్లలో సాలిడ్ ఓపెనింగ్ సాధించింది. ట్రేడ్ వర్గాల ప్రకారం ఈ చిత్రం తొలిరోజు భారతదేశంలో రూ.5.35 కోట్ల నెట్ వసూళ్లను రాబట్టినట్లు తెలుస్తుంది. దీంతో ఇండియా గ్రాస్ కలెక్షన్ సుమారు రూ.6.20 కోట్లుగా నమోదుకాగా. దేశవ్యాప్తంగా 2,658 షోలలో ఈ సినిమా ప్రదర్శితమైంది. ఓవర్సీస్ మార్కెట్ నుంచి మరో రూ.4.50 కోట్ల గ్రాస్ రావడంతో తొలిరోజు వరల్డ్‌వైడ్ గ్రాస్ కలెక్షన్ రూ.10.70 కోట్లకు చేరింది. రిజియన్ వారీగా చూస్తే ఆంధ్రప్రదేశ్, తెలంగాణ కలిపి రూ.4.75 కోట్ల గ్రాస్‌తో టాప్‌లో నిలిచాయి. కర్ణాటకలో రూ.90 లక్షలు, తమిళనాడులో రూ.38 లక్షల గ్రాస్ వసూళ్లు నమోదయ్యాయి. తెలుగు 2ఆ వెర్షన్‌కు ఆక్యుపెన్సీ రోజంతా పెరుగుతూ వచ్చింది. ఉదయం షోలకు 26.15 శాతం ఉన్న ఆక్యుపెన్సీ, రాత్రి షోలకు 51.38 శాతానికి చేరింది. ప్రీమియం తెలుగు ఇఖఎఖీ ఫార్మాట్‌కు 96 శాతం ఓవరాల్ ఆక్యుపెన్సీ నమోదైంది. హైదరాబాద్‌లో దాదాపు హౌస్‌ఫుల్స్ పడగా, రాత్రి షోలకు 100 శాతం ఆక్యుపెన్సీ వచ్చింది. 'ఖుషి' 2023 తర్వాత సమంత తెలుగు సినిమాలో లీడ్ రోల్‌లో నటించిన చిత్రం ఇదే కావడంతో ఈ సినిమాపై విడుదలకు ముందు నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. అయితే ఆ అంచనాలను నిజం చేస్తూ ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. నందిని రెడ్డి దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో దిగంత్, గుల్షన్ దేవయ్య, గౌతమి, మంజుష, శ్రీముఖి,శ్రీలక్ష్మి కీలక పాత్రల్లో నటించారు.

# కాక్‌టెయిల్2 కుటుంబ కథా చిత్రం



షాహిద్ కపూర్ హీరోగా రష్మిక, కృతిసనన్ ప్రధాన పాత్రల్లో నటించిన సినిమా 'కాక్‌టెయిల్ 2' . ఈ ట్రయాంగిల్ లవ్‌స్టోరీ తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. ఈ నేపథ్యంలో దీని సెన్సార్ సర్టిఫికెట్‌పై షాహిద్ కపూర్ మాట్లాడారు. ఇది కుటుంబకథా చిత్రమని దీనికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో అర్థం కాలేదని అన్నారు. సోషల్ మీడియాలో అభిమానులతో ముచ్చటించిన ఆయన దీని గురించి మాట్లాడారు. 'ఈ సినిమాలో అభ్యంతరకరమైన, అసభ్య సన్నివేశాలు ఏవీ లేవు. సినిమా మొత్తంలో అలాంటిది ఒక్క సీన్ కూడా ఉండదు. అలాంటి చిత్రానికి 'ఏ' సర్టిఫికెట్ ఎందుకు ఇచ్చారో ఇప్పటికీ ఆలోచిస్తూనే ఉన్నాను. ఎంత ప్రయత్నం చేసినా నాకు అర్థం కావట్లేదు. ఇది ముగ్గురు వ్యక్తుల మధ్య జరిగే కథ. కుటుంబ సభ్యులందరితో కలిసి చూసే చిత్రం అని స్పష్టం చేశారు. ప్రేక్షకులు ఈ సినిమా చూసి థియేటర్ నుంచి నవ్వుతూ బయటకు వస్తారని ఆయన అన్నారు. హోమీ అదజానియా దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా లెస్బియన్ లవ్‌స్టోరీ అంటూ జరిగిన ప్రచారాన్ని కూడా కృతిసనన్ తాజాగా




# ప్రేక్షకులను అలరించేలా చిత్రాలు ఉండాల్సిందే



మనం నిర్మించే చిత్రాలు ప్రేక్షకులను అలరించేలా ఉండాలని ప్రముఖ నటి ఖుష్బూ పేర్కొన్నారు. అవ్నీ మూవీస్ పతాకంపై రూపొందిన 'డబుల్ ఆక్యుపెన్సీ'చిత్రం గతవారం విడుదలై ఘన విజయం సాధించింది. ఈ సక్సెస్‌ను పురస్కరించుకుని తాజాగా చిత్రబృందం చెన్నై నగరంలో సక్సెస్ మీట్ నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఖుష్బూ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆమె ఖుష్బూ మాట్లాడుతూ.. 'చిన్న చిత్రం ఇంతటి సక్సెస్ సాధించడం ఎంతో సంతోషంగా ఉంది. మనం నిర్మించే సినిమా ప్రేక్షకులను అలరించాలి. వారు చెల్లించే డబ్బుకు తగిన విలువ ఉండాలి అని నా భర్త సుందర్ అంటుంటారు. ఈ చిత్రంతో ఆయన మాటలను మేము కూడా నిజం చేశాం. గత కొన్ని రోజులుగా నేను ఎంతో బిజీగా ఉన్నాను. నా పెద్ద కుమార్తె పెళ్ళి పనుల్లో బిజీగా ఉంది. నా భర్త సుందర్ 'పురుషన్' షూటింగ్, పెళ్ళి పనుల్లో క్షణం తీరికలేకుండా ఉన్నారు. నా చిన్న కుమార్తె ఈ చిత్ర నిర్మాణ పనులు చూసుకుంది. ఈ సినిమా నిర్మాణంలో పలు ఇబ్బందులు ఎదురైనప్పటికీ, వాటిని ఆమె విజయవంతంగా అధిగమించింది. నా పెద్ద కుమార్తె రెండు చిత్రాల్లో నటిస్తోంది. మరో నాలుగు చిత్రాలకు కమిట్ అయింది. గతంలో ఒక హీరోయిన్.. ప్రేమ, పెళ్ళి వంటి అంశాలపై మాట్లాడేందుకు భయపడేది. ఇప్పుడు కాలంతో పాటు అంతా మారిపోయిందని పేర్కొన్నారు.

# అభిమానితో కలసి పుష్ప రీక్రియేట్ చేసిన అల్లు అర్జున్



లుకేమియాతో బాధపడుతున్న చిన్నారి శ్రద్ధ కోరికను ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తీర్చారు. మేక్-ఎ-విష్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా ద్వారా ఆమెను కలిసిన అల్లు అర్జున్, 'పుష్ప' సినిమాలోని పాపులర్ మూమెంట్స్‌ను ఆమెతో కలిసి రీక్రియేట్ చేశారు. ఈ హృదయాన్ని హత్తుకునే వీడియోను అల్లు అర్జున్ టీమ్ షేర్ చేయగా, సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. వీడియోలో అల్లు అర్జున్ నవ్వుతూ హాయ్ శ్రద్ధా, ఎలా ఉన్నావ్? అని పలకరించారు. ఆ తర్వాత 'పుష్ప' సినిమాలోని ఐకానిక్ డైలాగ్ చెప్పమని ప్రోత్సహించారు. ఇద్దరూ కలిసి పుష్ప సిగ్నేచర్ బియర్డ్ స్ట్రోక్ చేయగా, అల్లు అర్జున్ చప్పట్లు కొడుతూ 'డ్యామ్ క్యూట్' అని మెచ్చుకున్నారు. చివరగా నువ్వు కోలుకున్న తర్వాత హైదరాబాద్‌కు రా అని చెప్పారు. ఏమవ్వాలనుకుంటున్నావ్ అని అడగగా, శ్రద్ధ డాక్టర్ అవ్వాలని ఉందని బదులిచ్చింది.

# సోషియో ఫాంటసీగా నాగబంధం

**ట్రైలర్‌ను విడుదల చేసిన చిత్ర బృందం**




యువ నటుడు విరాట్ కర్ణ, గ్లామరస్ బ్యూటీ నభా నటేష్ జంటగా నటిస్తున్న సోషియో ఫాంటసీ అడ్వెంచర్ చిత్రం 'నాగబంధం' ట్రైలర్‌ను చిత్ర బృందం ఘనంగా విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ప్రసాద్స్ పిసిఎక్స్ థియేటర్‌లో యూనిట్ సభ్యుల సమక్షంలో ట్రైలర్ లాంచ్ ఈవెంట్ జరిగింది. అభిషేక్ పిక్చర్స్, ఎన్ఐకే స్టూడియోస్ పతాకాలపై కిషోర్ అన్నపురెడ్డి, నిషిత నాగిరెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత అభిషేక్ నామా కథ, స్క్రీన్‌ప్లే అందించడంతో పాటు ఈ సినిమాతో దర్శకుడిగా మారారు. ట్రైలర్‌లో చూపించిన విజువల్ ఎఫెక్ట్స్ అన్నీ తెలుగు సాంకేతిక నిపుణులే రూపొందించడం విశేషం. పురాతన ఆలయాలు, గ్రాఫిక్స్ విజువల్స్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. మన పురాతన విష్ణు ఆలయాలు, వాటి వెనుక దాగి ఉన్న రహస్యాలు, సనాతన ధర్మం మరియు చారిత్రక అంశాల నేపథ్యంలో మైథాలజీ అడ్వెంచర్ స్పెక్టకిల్‌గా ఈ చిత్రం తెరకెక్కింది.

ఈ సినిమాలో విరాట్ కర్ణ శివ తరహా మాస్ లుక్‌లో కనిపించనుండగా, చాలా రోజుల తర్వాత నభా నటేష్ పవర్‌ఫుల్ పాత్రలో మెరవబోతోంది. వీరితో పాటు ఐశ్వర్యా మీనన్, జగపతి బాబు, మహేష్ మంజ్రేకర్, మురళీ శర్మ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. జునైద్ కుమార్ మరియు అబీ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ ట్రైలర్‌కు భారీ హైప్ తీసుకొచ్చింది.ప్రతి రూపాయి తెరపై స్పష్టంగా కనిపిస్తుందని దర్శకుడు అభిషేక్ నామా తెలిపారు.